గాలి బీభత్సంతో నేలరాలిన మామిడి

గాలికి నేల రాలిన మామిడి

ప్రజాశక్తి-కార్వేటినగరం: వాతావరణంలో ఏర్పడ్డ స్వల్ప మార్పులతో అకాలంగా వీచిన గాలి బీభత్సానికి అరకొరగా ఉన్న మామిడి నేలరాలింది. మండల పరిధిలోని కోదండా రామపురం, సీడీ కండ్రిగ పంచాయతీలలో శుక్రవారం మధ్యాహ్నం చిరు జల్లులతో పాటు, గాలులు జోరుగా వీయడంతో మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. చీడ పీడల నివారణకు మూడు నుంచి ఐదు సార్లు రూ.లక్షలు వెచ్చించి మందులు పిచికారీ చేసి కాపాడుకున్న కాయలు అకాలంగా వీచిన గాలులకు పూర్తిగా రాలిపోయి అపార నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంత 'హీనం'

- 'బక్క'చిక్కుతున్న ' బాల్యం
- పిల్లలు, గర్భిణీలకు అందని పౌష్టికాహారం
- తూతూమంత్రంగా సర్వేలు, కంటితుడుపు చర్యలు
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 70శాతం రక్తహీనత
- 12 వేల మందిని పరీక్షిస్తే 9 వేలమందిదీ ఇదే వ్యథ
- చోద్యం చూస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ

ప్రజాశక్తి- తిరుపతి

పోషకాహార లోపంతో భవిష్యత్ బక్కచిక్కుతోంది. మహిళా శక్తి సైతం ఎనీమియాతో బాధపడుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మహిళల్లో 70శాతానికి పైగా రక్తహీనత వేధిస్తోంది. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ 12 వేలమంది మహిళలు, గర్భిణులను పరీక్షిస్తే 9 వేల మందికి పైగా రక్తహీనతతో బాధపడుతున్నట్లుగా తెలుస్తోంది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక విద్యాకేంద్రాల్లోని పిల్లల్లోనూ దాదాపు 15 వేల మందికిపైగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అటు ప్రభుత్వం, ఇటు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తూతూ మంత్రంగా సర్వేలు చేసి కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారే తప్ప అవసరమైన పౌష్టికాహారాన్ని పూర్తిగా అందించలేకపోతున్నారని ప్రజాసంఘాలు వాపోతుండటం గమనార్హం.

వైద్యరంగంలో రాయలసీమకే తలమానికంగా నిలుస్తున్న తిరుపతిలోని ప్రభుత్వ మెటర్నటీ ఆస్పత్రికి వస్తున్న ప్రతి 100 మంది మహిళల్లో దాదాపు 70 నుంచి 80 శాతం మంది మహిళల్లోనూ రక్తహీనత తలెత్తుతోందని, ప్రసవం సమయంలో అవసరానికి సరిపడా రక్తమూ దొరకడం లేదని సాక్షాత్తూ అక్కడి వైద్యులు చెబుతుండటం శోచనీయం. దీంతో రక్తం కోసం తిరుపతి రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, వివి మహల్ రోడ్డులోని ప్రైవేటు బ్లడ్‌బ్యాంకుల నుంచి ప్రతిరోజూ 150 నుంచి 200 యూనిట్లు వరకు తీసుకెళుతుండటం గమనార్హం. అలాగే హైరిస్కు ఉన్నటువంటి వారిపట్ల ఎందుకు నిత్యం మానిటరింగ్ చేయడం లేదని, పిల్లలు, మహిళలు, బాలింతలు, గర్భిణీల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి అప్పటికప్పుడు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందంటూ ప్రముఖ వైద్యురాలు కృష్ణప్రశాంతి పేర్కొంటున్నారు. ప్రసవానికి 9 నెలలు ఉన్నప్పటికీ ఈలోపు అందాల్సిన పౌష్టికాహారాన్ని అందివ్వగలిగితే రక్తహీనతను నివారించవచ్చని ఆ దిశగా అటు ప్రభుత్వం, ఇటు సమాజమూ ఆలోచించాలని హితవు పలుకుతున్నారు. వీటిపై తిరుపతి వైద్య, ఆరోగ్యశాఖాధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం గమనార్హం.

ప్రభుత్వ అలసత్వం, పోషకాహార పంపిణీలో చోటుచేసుకుంటున్న లోపాల వల్ల ఎనీమియా తీవ్రరూపం దాల్చుతోంది. గుడ్లు, బాలామతం , పాలు ఇతర పోషకాహార లోపంతో చిన్నారుల్లో 60 నుంచి 70 శాతం, మహిళల్లో 50 నుంచి 60 శాతం, గర్భిణీల్లో 70 నుంచి 80 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. గర్భిణులు, బాలింతలు, అప్పుడే పుట్టిన నవజాత శిశువులు సైతం రక్తహీనతతో నీరసంగా ఉండటం, బరువు తక్కువుండటం, ఎత్తు పెరగకపోవడం, దేహం పాలిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో భవిష్యత్ తరాల ఆరోగ్యంపై ఎఫెక్ట్ పడుతోంది. 2.5 కిలోల బరువుతో పుట్టాల్సిన శిశువులు చాలా బలహీనంగా ఉండి పురిట్లోనే కన్నుమూస్తున్నారు. రక్తం లేక ప్రసవవేదన భరించలేక తల్లులు తనువు చాలిస్తున్నారు. ఇలా తిరుపతి మెటర్నటీ, రుయా చిన్నపిల్లల ఆసుపత్రుల్లో ప్రతి నెలా తరచూ 15 మంది 20 మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రక్తహీనత నివారణ చర్యల్లో భాగంగా పాలు, గుడ్లు, బాలామృతం, న్యూట్రిషన్ కిట్లు, ఎండు ఖర్జూరం, ఐరన్ ఫోలిక్ మాత్రలు, సిరప్ ఇస్తున్నామని చెబుతున్నా ఆచరణలో మాత్రం బాధితులకు అందకపోవడం వల్లే సమస్య ఉత్పన్నమవుతున్నట్లు శ్రామిక మహిళా నేత ఆర్ లక్ష్మి పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరింత పూర్తిస్థాయి సర్వే నిర్వహించి బాధితులకు పౌష్టికాహారాన్ని అందించి భవిష్యత్ తరాలను కాపాడాలని ప్రజాసంఘాల నేతలు కోరుతుండటం గమనార్హం.

నిధుల దారి మళ్లింపు

- ఒక్క పైసా ఇస్తే ఒట్టు
- గ్రామ పంచాయతీలకు గ్రహణం
- దిక్కుతోచని స్థితిలో సర్పంచులు

చిత్తూరు జిల్లాలో మేజర్, మైనర్, గ్రామ పంచాయితీలు 697 ఉన్నాయి. 31 మండాల పరిధిలో చిత్తూరు, నగరి, పలమనేరు, కుప్పం రెవిన్యూ డివిజన్లు కాగా 516 సెక్రటేరియట్‌లున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామ పంచాయితీలో 3,67,659 గృహాలున్నాయి. జనాభా 15,14,050 ఉన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన సర్పంచ్‌లు 691, వార్డు మెంబర్లు 6, 541 మంది ఉన్నారు.

కేంద్రం విడుదల చేసిన నిధులు గతంలోలా రాష్ట్రప్రభుత్వం వాడుకుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పంచాయతీలకు సర్వాధికారాలు... గాంధీ కళలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొస్తాం అన్న నేతల మాటలు నేతిబీరకాయలో నెయ్యి చందంగా తయారైంది. గ్రామ పంచాయతీల పాలన పంచాయతీలకు కేంద్రం ఇస్తున్న గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడం, ఇంటి, కులాయి ఇలా గ్రామ పంచాయతీకి స్థానికంగా వస్తున్న నిధులను కూడా విద్యుత్ బకాయిలకు జమ చేసుకోవడంతో నిధుల లేమితో పంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఎన్నికల్లో ఇది చేస్తాం, అదిచేస్తాం అంటూ గద్దెనెక్కిన సర్పంచ్‌లు రెండున్నరేండ్ల కాలంలో గజం సిసిరోడ్డు, డ్రేనేల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేక అనేక మంది సర్పంచ్‌లు ముఖం చాటేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు మంజూరు చేసే గ్రాంట్లు రాష్ట్ర వ్యాప్తంగా రూ.8, 660 కోట్లు జగన్ ప్రభుత్వం దారి మళ్లించి నవరాత్నలకు వాడుకుందంటూ గ్రామ సర్పంచ్‌ల సంఘం బహిరంగానే విమర్శిస్తోంది. తమకు రావాల్సిన గ్రాంట్లను వాడుకోవడంపై కోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వ తీరుపై గ్రామ సర్పంచ్‌ల సంఘం దశలవారి పోరాటాలకు సర్పంచ్‌లను సిద్ధం చేస్తోంది.

విద్యుత్ బకాయిలకు సర్దుబాటు

గ్రామ పంచాయితీలు స్థానికంగా వసూలు చేస్తున్న ఇంటి, కులాయి పన్నులు ఇతర పనుల ద్వారా వస్తున్నా ఆదాయాన్ని బలవంతంగా పంచాయితీ కార్యదర్శులు, డిపిఒలు సర్పంచ్‌లపై ఒత్తిడి చేస్తూ విద్యుత్ బకాయిలను జమ చేసుకుంటున్నారు. గ్రామ పంచాయితీల ఆదాయం అంతత మాత్రం కావడంతో గత ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదంటూ జీవోలు జారీ చేసింది. ప్రస్తుత జగన్ సర్కార్ గ్రామ పంచాయతీలు పెండింగ్ విద్యుత్ బకాయిల పేరుతో రాత్రికి రాత్రే పంచాయతీలకు వస్తున్న అంతో ఇంతో ఆదాయాన్ని కూడా బకాయిల పేరుతో జమ చేసుకోవడంతో పంచాయతీల్లో చిల్లిగవ్వ కూడా లేకుండా పోతోదంటున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.2020 కోట్లు ఆర్థిక సంవత్సరం ముగిసినా ఇంత వరకు రాలేదు.

పంచాయతీల అధికారాలు హైజాక్

ప్రస్తుతం సర్పంచ్‌లు చేయాల్సిన పనులను సచియవాల కార్యదర్శులు, వాలంటీర్లు చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా కార్యదర్శి, వాలంటీర్లను ప్రజలు ఆశ్రయిస్తున్నారు. కొత్తగా ప్రభుత్వం గృహ సారథులను రగంలోకి దింపింది. 73,74 రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జీవో 11 షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 29 ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లు సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే పని చేయాలి. రాజ్యాంగ ఎన్నికైన సర్పంచ్‌ల కంటే తాత్కాలిక ఉద్యోగులైన వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు పెత్తనం చెలాయిస్తూ సర్పంచ్‌ల అధికారాలు హైజాక్ చేస్తున్నారు.

ఆందోళన బాటలో సర్పంచులు

గ్రామాల అభివృద్ధికై సర్పంచ్‌లు సమరశారావం అనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల సర్పంచ్‌లు ఐక్యంగా డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నారు. స్థానిక సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంట్లు ఇవ్వాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు గౌరవేతనం పెంచడం, గృహసారథుల వ్యవస్థ రద్దు వంటి 13 డిమాండ్ల సాధన కోసం జిల్లా స్థాయి సదస్సులు నిర్వహిస్తున్నారు. వారం రోజుల క్రితం ఉమ్మడి చిత్తూరు జిల్లా సదస్సు జిల్లా కేంద్రమైన చిత్తూరు నిర్వహించి సమరశంఖం పూరించారు. నిరసనలు, ధర్నాలు, ప్రదర్శనలతో పాటు చలో అమరావతి, చలో ఢిల్లీ వంటి కార్యక్రమాలకు సర్పంచ్‌ల సంఘం పిలుపునిచ్చింది.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక చింతనతో దానాలు, ధర్మాలు చేపడతారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం.. మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది. 'ఈద్ ఉల్ ఫితర్' పండుగతో రంజాన్ పండుగ ముగుస్తుంది. క్రమ శిక్షణ, ధాతత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం. అల్లా అనుగ్రహం మీకు ఎల్లవేళలా ఉండాలని, మీ జీవితాన్ని సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉష శ్రీ, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఆర్.కె.రోజా, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎన్.రెడ్డప్ప, ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డిఆర్‌ఒ ఎన్.రాజశేఖర్, శాసన మండలి సభ్యులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

24 గంటల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాలి

భూ సారానికి తగ్గట్టు పంటలు - చిరుధాన్యాలను సాగుకు ప్రోత్సాహం

సమావేశంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా చేసి మరింతగా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఛైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్వీనర్‌గా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, అతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పికెయం వు డా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణలు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మాట్లాడుతూ గతంలో తమిళనాడు నుంచి ఇతర ప్రాంతాలలో వేరుశనగ విత్తన కాయలు కొనుగోలు చేయడంతో కొంత నాణ్యత దెబ్బతినిందని ఈ ఏడాది ముందుగానే ఈ కార్యక్రమం ప్రారంభించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెలలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నదని, గత ఏడాది కన్నా మరో ఐదు వేల క్వింటాళ్లు అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా సాగుతున్న మామిడి పంట కు తీసుకోవాల్సిన పలు చర్యలను జిల్లా ఉద్యాన వన శాఖ చక్కటి ప్రయత్నాలు చేయడం జరిగిందని ఈ ఏడాది శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని ఇందులో ప్రధానంగా సిహెచ్‌సిలను ఏర్పాటు చేసి రైతులకు యంత్రాలు ఇవ్వడం జరుగుతోందని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు క్రిమిసంహారక మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, సభ్యులు సుధీర్ రెడ్డి, గోవర్ధన్ బాబి, వెంకటరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రత్నమ్మ తదితరులు పాల్గొనగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేజే కుమార్‌ను కలిసిన జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి-నగరి: జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర వైసీపీ ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీ, గుంతకల్ ఎన్నికల పరిశీలకులు కేజే కుమార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేజే కుమార్ జడ్పీ ఛైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన నింద్ర మండల జడ్పిటిసి మల్లీశ్వరి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. శ్రీశైలం ఆలయం ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, వడమాలపేట జడ్పిటిసి మురళీధర్ రెడ్డి పాల్గొన్నానరు.

పశు 'దాణా'పైనా 'జీఎస్టీ'

పాడిరంగాన్నీ వదలని మోడీ / మండిపడుతున్న పాడి రైతులు

మోడీ సర్కారు అనుసరిస్తున్న విధానాలతో పాడి రంగం కుదేలవుతోంది. పాలు, పాల పదార్థాలపై జీఎస్టీ మోపి ఆ రంగంపై తీరని దెబ్బకొట్టిన బీజేపీ సర్కారు, పశువులు తినే దాణాపైనా జీఎస్టీ విధించి పాడి రైతుల నడ్డి విరిచింది. తవుడు, కొబ్బరిపిండి, మక్కపిండి, పెసరపొట్టు ఇతర దాణాపై 5 శాతం జీఎస్టీ విధించటంతో పాడి రైతు లబోదిబోమంటున్నాడు. ఇప్పటికే ఇల్లు గడవటానికే అష్టకష్టాలు పడుతున్న తమకు, పశువుల దాణా, ఇతర నిర్వహణ ఖర్చులు గుదిబండలా మారాయని గోడు వెళ్లబోసుకొంటున్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పశువుల దాణా ధరలు కరోనాకు ముందు, ఆ తర్వాత అన్నట్టు మారాయి. ప్రస్తుతం క్వింటా తవుడు రూ.3 వేలు, కొబ్బరి పిండి రూ.5 వేలు, మకపిండి, పెసర పొట్టు రూ. 2,300, పత్తి పిండి రూ.3,800, గోధుమలు రూ.2,400, బబ్బెర పొట్టు రూ.2,450 చొప్పున ఉండగా, గతంలో ఉచితంగా లభించిన ఎండు గడ్డి ప్రస్తుతం ఒక గడ్డి కట్ట రూ.150 ధర పలుకుతోంది. అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా పాలు సేకరించే సంస్థలు పాల ధరలు పెంచటం లేదనీ, పాల ఉత్పత్తి భారంగా మారుతోందని పాడి రైతు వాపోతుండటం బాధాకరం.

కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పాడి రంగంపై మోడీ ప్రతాపం చూపిస్తాడని ఎవ్వరూ ఊహించని పరిస్థితి. పాలు, పాల ఉత్పత్తులు, దాణా అమ్మకాలపై జీఎస్టీ విధించి ధరలు పెంచేసిన కేంద్రం పాడి రైతుకు మాత్రం మొండి చెయ్యే చూపుతున్నారు. ఫలితంగా పాడి పరిశ్రమ వైపు రైతులు అనాసక్తి కనబరుస్తున్నారు. మోదీ సర్కారు తీరుతో విసిగివేసారిన పాడి రైతులు ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కూడా చేపట్టని సంగతి తెలిసిందే. దాణాపై విధించిన 5 శాతం జీఎస్టీని వెంటనే తొలగించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పెరుగుతున్న నిర్వహణ ఖర్చు

పశువులకవసరమైన దాణా, కొబ్బరిపిండి, మినపపొట్టు, వరిగడ్డి ధరలు అధికంగా పలుకుతుండటంతో పశుపోషణ భారంగా మారిందని పాడి రైతులు వాపోతున్నారు. ఒక గేదెకు రెండు పూటలా కలిపి 12 కిలోల దాణా పెడితే ఒక పూటకు 7 నుంచి 8 లీటర్ల పాలు ఇచ్చేది. కానీ ప్రస్తుతం ఒక పూటకు

4 నుంచి 6 లీటర్లు మాత్రమే ఇస్తున్నాయనీ, దాణా ఖర్చు పెరగటం, దిగుబడి తగ్గటంతో నష్టం వస్తోందని రైతులు చెప్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ పంటలకు మద్దతు ధర ప్రకటించకపోవడంతో తిరుపతి జిల్లాలో వ్యవసాయం దండగ అన్న పరిస్థితికి రైతన్న వచ్చేశాడు. ఈ నేపథ్యంలో ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటల సాగుపై ఎక్కువ మక్కువ చూపుతున్నారు. దీంతో వరి, వేరు శెనగ పంటల సాగు తగ్గి పశువలకు ఎండుగడ్డి కొరత ఏర్పడుతోంది. దీంతో పల్లెల్లో విరివిగా దొరికే ఎండుగడ్డిని రైతులు అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1.78 లక్షల మంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో ఎక్కువమంది ఆవులు, గేదెల పాలు అమ్ముకోవడం ద్వారానే బతుకున్నారు. ఈ నేపథ్యంలో పశు వైద్య శాఖ సబ్సిడీ పై అరకొరగా దాణా సరఫరా చేస్తున్నా అందరికీ అందని పరిస్థితి. దీంతో పాడి రైతులు ప్రయివేటుగానే దాణా ను కొనుగోలు చేస్తూ నష్టపోతున్నారు. ఇప్పటికైనా జగన్ సర్కారు పాడి రైతుకు అండగా నిలిచేలా పాల ఉత్పత్తికి ప్రోత్సాహం కల్పించి లీటర్‌కు కనీసం రూ.5 ఇన్సెంటివ్ పెంచాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా మూతపడ్డ డెయిరీలను తిరిగి ప్రారంభించి పాడి రైతుకు బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపుదాం

ప్రజలకు సిపిఐ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు నాగరాజు, గంగరాజు పిలుపు

ప్రజాశక్తి-నగరి: దేశవ్యాప్తంగా మోడీ హటావో భారత్ బచావో అనే నినాదంతో సిపిఐ సిపిఎం పార్టీల పిలుపుమేరకు నగరిలో సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు, సిపిఐ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోడీ, అమిత్ షా నాయకత్వంలో భారతదేశంలోని దళిత, మైనారిటీ వర్గాలపై దాడులు చేస్తూ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మోడీని గద్దె దించండి, భారతదేశాన్ని కాపాడుకుందాం అంటూ ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శుక్రవారం నగరి సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రచార బేరిలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది, కరపత్రాలు పంచారు.సిపిఐ పట్టణ కార్యదర్శి బాషా, రాజేంద్ర విజయ్ కుమార్, దేశప్ప, సిపిఐ జిల్లా నాయకులు మార్కండేయులు, మురళి, సిపిఎం పట్టణ కార్యదర్శి జగదీష్, తంగరాజు, మైలు స్వామి, ఏఐటీయూసీ నాయకులు విజయకుమార్, బుజ్జి రాజేంద్ర, సతీష్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ, నందకుమార్, మణి కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకోస్ సేవలు విస్తృతం చేయాలి: పిడి తులసి

కార్యక్రమంలో మాట్లాడుతున్న పిడి తులసి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలను క్రోడీకరించేలా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను విస్తతం చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలో తొలివిడతగా పది మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాలకు ఈ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏపీఎంలు, సీసీలు దీనిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అందుకే ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల పేపర్ లెస్ తరహాలో స్వయంసహాయక సంఘాల సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, శంకర్ , పది మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగాలు ఇప్పిస్తాం

నిరుద్యోగులను మోసగించిన ముగ్గురి అరెస్టు

అరెస్టును చూపుతున్న క్రైమ్ పోలీసులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గ్రామ వార్డు సచివాలయంలోలో ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు రూ.30 లక్షల వరకు మోసం చేసిన ఏలూరు జిల్లా శాంతినగర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస రావు, బత్తుల జయకష్ణ ప్రియ, చిత్తూరు జిల్లా గుడిపాల మండలానికి చెందిన దశరథలను శుక్రవారం చిత్తూరు క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. చిత్తూరు నగరంలోని మిట్టూరుల నివాసముంటున్న ఎస్.లక్ష్మీ అనే మహిళ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు కాజేసిన వారి పై చిత్తూరు క్రైమ్ పోలీసులుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో చిత్తూరు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం ముద్దాయిలైన ముగ్గిరిని క్రైమ్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు చిత్తూరు నగరంలోని ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇలాంటి దళారులను నమ్మి మోసపోవద్దని ఎవరైనా ఇలా ఉద్యోగాలు ఇప్పిస్తామని మీ వద్దకు వచ్చిన లేదా అటువంటి వారి గురించి ఏదైనా సమాచారం ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్‌లో గాని లేదా చిత్తూరు పోలీస్ వాట్సప్ యాప్ నెంబర్ 9440900005 కు తెలపాలని జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి సూచించారు.

సమిష్టి కృషితో జిల్లాను ముందంజలో నిలుపుదాం

స్పందన వినతులను సకాలంలో పరిష్కరించండి: జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సంక్షేమ పథకాల అమలులో మండల స్థాయిలో ఎంపిడిఒలు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, డిఆర్‌ఒ ఎన్.రాజ శేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలిపి మండల స్థాయిలో సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించిన సంక్షేమ శాఖల జిల్లాస్థాయి అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఒ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు మండల స్థాయిలో పారదర్శకంగా అమలు చేయడంలో, అర్హులకు పథకాలు అందజేయడంలో ఎంపిడిఒ కీలకమన్నారు. అన్ని పథకాల అమలులో అందరూ సమన్వయం, సమిష్టి కషితో పనిచేసి జిల్లాను ముందంజలో నిలిపేందుకు కషి చేద్దామన్నారు. పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శంకర్ బాబు, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్ పీడీ తులసి పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన పెంచుకోండి: రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని, ఇంతటి ప్రాధాన్యత అంశంపై సంబంధిత యాప్‌లో అప్‌లోడ్‌కు సంబంధించి అధికారులందరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా కలదని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలో సమావేశపు మందిరంలో సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో 8 సూచికలకు సంబంధించి ఎస్‌డిజి డాష్ బోర్డ్‌ని జిఎస్‌డబ్ల్యూఎస్ పోర్టల్ నందు ఏ విధంగా సూచికలకు సంబంధించిన సమాచారాన్ని అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులతో వర్క్‌షాప్‌ను నిర్వహించారు.

రంజాన్ శుభాకాంక్షలు
ముస్లిం సోదర సోదరీమణులకు,
జిల్లా అధికారులకు, ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
ఇవే మా రంజాన్ పండుగ శుభాకాంక్షలు
తెలియజేస్తూ...

Syed Jamalulla Basha
Btech Correspondent
HM Degree College,
Punganoor, Chittoor Dist.

రాష్ట్ర సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రాష్ట్ర సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్టిగుండ పల్లె పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఇన్‌ఛార్జ్ ఎంపీ డీవో శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. సంక్షేమ ఫలాలు అందించ డంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ ఫలాల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు మురికి కాలవలు లేక మురికి నీరు వీధుల్లో ప్రవహిస్తుందని, దీంతో దోమలు వద్ధి చెంది రోగాల బారిన పడుతున్నారని విన్నవించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నారె సోమశేఖర్, మాజీ ఎంపీపీ సుగుణాకర్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు, తహశీల్దార్, ఎస్సై మల్లికార్జునరెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని గడ్డూరు పంచాయతీలో మీ గడపకు మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, మండల వైసీపీ యువ నాయకులు రెడ్డి వినోద్, శైలేష్ చక్రవర్తి, మండల సచివాలయ కన్వీనర్ కార్తిక్, వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సర్పంచ్ దేవేంద్ర రెడ్డి, ఎంపీటీసీ వినాయకం, గ్రామస్తులు, కన్వీనర్, వాలంటీర్లు, గృహ సారథులు కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన పథకాలు నిరుపేదలకు వరమన్నారు. ప్రతి కుటుంబానికి పథకాలు మళ్లీ చేరువ కావాలంటే రాబోయే ఎన్నికల్లో జగన్ సీఎం చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ, స్థానిక వీఆర్వో గోపాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుడిపల్లి: అంతర్జాతీయ సిరి ధాన్యాల సంవత్సరం 2023 లో భాగంగా శెట్టిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సర ప్రాముఖ్యత, చిరుధాన్యాల ప్రాముఖ్యత, వాటిని ఉపయోగించడంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై మండల వ్యవసాయ అధికారి నాగరాజు శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ చిరుధాన్యాలు అన్ని రకాల నేలలో తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన పంట దిగుబడిని పొందవచ్చని అన్నారు. అనంతరం ఎంపీపీ వరలక్ష్మి గోపి మాట్లాడుతూ మన పూర్వీకులు సజ్జలు, జొన్నలు, మిగతా చిరుధాన్యాలు తిని ఆరోగ్యంగా ఉన్నారని మనం వాటిని ఉపయోగించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. శెట్టిపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామ ప్రజలకు ఈ చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు టమోటా సాగుపై సూచనలు

ప్రజాశక్తి-వి.కోట: మండలంలో టమోటా సాగుచేసిన రైతులు ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో పంటలకు సోకే వివిధ రకాల రోగాలు, వాటి నివారణ చర్యలను సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసన్ రెడ్డి, ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని బైరుపల్లి, మద్దిమాకుల పల్లి, నడమంత్రం గ్రామాలలో టమోటా పంటలను సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన అధికారి పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దష్ట్యా టమోటాలో రసం పీల్చే పురుగులు, ఆకు మాడు తెగులు ఉధృతి అధికంగా ఉందని, వాటి నివారణకు అసిఫేట్ 1.5 గ్రా /లీటరు లేదా అసిటామిప్రిడ్ 0.3గ్రా /లీ నీటికి కలిపి పిచికారీ చేయాలని, అలాగే ఆకు మాడు తెగులు నివారణకు సైమోక్సానిల్ ం మాంకోజెబ్ 2 గ్రా/లీ, డైమిథోమార్ఫ్ ం మెటిరామ్ 1-2గ్రా /లీ పిచికారీ చేయాలని సూచించారు. అలాగే టమోటా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమం తప్పకుండా డ్రిప్‌తో నీటి తడులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

ప్రజాశక్తి-సోమల: ఏదైనా కారణాలతో బడి మానేసిన బడి ఈడు పిల్లలను తిరిగి బడిలో చేర్పించేలా సిఆర్పిలు చర్యలు చేపట్టాలని ఏఎస్ఎల్ఓ అజయ్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల విద్యా వనరుల కేంద్రంలో సిఆర్పిలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎల్ఓ మాట్లాడుతూ మండలంలో రెండవ విడత నాడు నేడు కింద 29 పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యేలా, వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నుంచి అందే నాడు నేడు సామాగ్రిని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుని పనులు మొదలు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సిఆర్పిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పేయ దూడలే ఆర్థిక వనరులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పాడి రైతులకు పేయ దూడలే ఆర్థిక వనరులని ప్రజాని పరీక్ష సహాయ సంచాలకులు డాక్టర్ ఆసిఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని టేకు మంద గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బంగారుపాళ్యం ఏరియా పశు సహాయ సంచాలకులు విజయ మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు విజయమోహన్ మాట్లాడుతూ పాడి రైతుల పశుసంవర్ధక శాఖ వారిని సంప్రదించి పాడిలో మేలైన జాతి దూడలను సంరక్షించుకోవాలన్నారు. వాటి వలన పాల దిగుబడి అధికమై ఆర్థికంగా ఎదుగుతారన్నారు. పెయ్య దూడల పెంపకంపై అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రత్నయ్య, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్‌నాథ్, పశువైద్యులు మోహన్ బాబు, ఝాన్సీ, విశేష్, గోపాలమిత్రలు జరీనా, రాజశేఖర్ ప్రభు, క్రిష్ణమూర్తి, సూరం సూపర్‌వైజర్ కొండలయ్య, షణ్ముగం, రూపేష్, రుద్రయ్య పాల్గొన్నారు.

కనులవిందుగా శివపార్వతుల కల్యాణం

ప్రజాశక్తి-సోమల: స్థానికంగా వెలిసిన శ్రీ స్వయంభీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన దేవస్థాన నిర్వాహకులు సాయంత్రం ఆలయం ఎదుట ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఉంచి గ్రామస్తుల నడుమ స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

వీధిలైట్ల ఏర్పాటు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని బేలుపల్లి పంచాయతీలో వీధిలైట్లు మరమ్మతులకు నోచుకోవడంతో రాత్రి పూట పురవీధులలో తిరగాలంటే ఇబ్బందికరంగా ఉందని ప్రజలు సర్పంచ్ విసి వెంకటేష్ దష్టికి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి శుక్రవారం నూతన లైట్లు ఏర్పాటు చేయించారు. ఎంపీటీసీ భాస్కర్, మొదటి లైన్మెన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-పలమనేరు: జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలమనేర్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సబ్ కోర్ట్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెల 13వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను పట్టణంలోని కోర్టులలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కక్షిదారులు వారికి సంబంధించిన కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: బావి భారత పౌరులైన నేటి విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతైన ఉందని జిల్లా విద్యాశిక్షణా సంస్థ ప్రిన్సిపల్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం డైట్ అనుబంధ ఆదర్శపాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డైట్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ ల విస్తతి దుష్ప్రభావాలను కలిగిస్తోందన్నారు. అనంతరం ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ, దేశం, సమాజంపై గౌరవ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. సామాజిక ఆస్తుల పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. డైట్ సహకారంతో పాఠశాలలో విద్యాప్రమాణాల పెంపునకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు జ్యోతి వెలిగించి సరస్వతీ పూజ నిర్వహించారు. ఉపాధ్యాయులు వాసుదేవమండి, కళ్యాణ్ కుమార్, విమలావతి, కుమారస్వామి, మునిశేఖర్, హసీనాబేగం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదమరి: మండలంలోని మహావీర యానాది కాలనీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఈఓ రుక్మిణమ్మ హాజరయ్యారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరు ముద్ద, రాగి జావ అందిస్తున్నారని చెప్పారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

సోమల: మండలంలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను, సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. తంగేళి మిట్ట, కందూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సరస్వతి పూజ నిర్వహించి అనంతరం వార్షికోత్సవ వేడుకలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందించారు.

అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదు: టీడీపీ

ప్రజాశక్తి-రామకుప్పం: ప్రకాశం జిల్లాలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటనకు వైసీపీ శ్రేణులు అడ్డంకులు సష్టించడం తగదని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునుస్వామి, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద రెడ్డి, నరసింహులు, మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డిలు శుక్రవారం పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో సాక్షాత్తు మంత్రి ఆదిమూలపు సురేష్ నల్లజెండాలను ఎగురవేసి వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టడం దిగజారుడు తనమేనని వారు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఇటువంటి చర్యలను ప్రజలు హర్షించారన్న విషయాన్ని వైసిపి పెద్దలు గుర్తించాలన్నారు. ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వైసీపీ శ్రేణులు చంద్రబాబు పర్యటనను, లోకేష్ పాదయాత్రలను అడ్డుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. నేతలు రామ్మూర్తి, సుబ్రమణ్యం, విశ్వనాథ్, వెంకటాచలం, మనోహర్, రామకష్ణప్ప తదితరులు ఉన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-సోమల: మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని నిరుపేదలకు జగనన్న లేఅవుట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసేందుకు మండల స్థాయి నాయకులు, రెవెన్యూ సిబ్బంది శుక్రవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇదివరకే కందూరు గ్రామంలో నిరుపేదలకు జగనన్న లేఅవుట్ కాలనీ నిర్మాణానికి ఇంటి పట్టాలు పంపిణీ చేసినట్లు, అయితే మేజర్ పంచాయతీ కేంద్రం కావడం పేదలు ఇంకా తమకు ఇంటి పట్టాలు, గహాలు కావాలని అడుగుతూ ఉండటంతో రెండవ కాలనీ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ఎంపిక చేయడం జరిగిందన్నారు. త్వరలో లేఅవుట్‌లో ఇండ్ల నిర్మాణ కొలతలను ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇండ్ల పట్టాలను అందజేసేందుకు ప్రజాప్రతినిధులతో కలిసి ముందుకు పోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్, సర్పంచి భాష మసూద్, వీఆర్వో వెంకటరమణ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పండ్లతోటల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఉపాధి హామీ పథకంతో చేపట్టే పనులకు సంబంధించి జాబ్ కార్డు లేనివారు, జాబు కార్డులో చేర్పులు మార్పులు చేసుకోదలచిన వారు, రెండు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు పండ్ల తోటల పెంపకానికి మొదటి ప్రాధాన్యతగా ముందుకు పోతున్నట్లు ఏపీవో దినకర్ తెలిపారు. శుక్రవారం రోజ్ గార్ దివస్ సందర్భంగా పెద్ద ఉప్పరపల్లి, ఆవులపల్లి, కొత్తూరు తదితర గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించి ప్రజలకు, రైతులకు, కూలీలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన వారు జాబ్ కార్డు పొందేందుకు అర్హులని, కొత్తగా వివాహమై జాబు కార్డు లేని వారు జాబ్ కార్డ్ తీసుకోవచ్చునని, 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండు ఎకరాల సేద్యపు భూమి కలిగిన రైతులు హార్టికల్చర్ విభాగం కింద పండ్ల తోటలు పెంచేందుకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన రైతులు తమ పంచాయతీ పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో అండగా వైసీపీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఆపదలో ఉన్నవారికి వైసీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గిరిజారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మతి చెందిన జి.భాగ్యలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.10 వేలును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు వైఎస్సార్ బీమాను అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ధనంజయవర్మ, పంచాయతీ ఈఓ పీఎస్ మణి, చరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మేజర్ పంచాయితీ సర్పంచ్ ఆర్ ఇబ్రహీంఖాన్ చేతుల మీదుగా 22 మంది పారిశుధ్య కార్మికులకు కొబ్బరినూనె, సోపులు, యూనిఫాంను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి కార్మికుడు శ్రమించాలని కోరారు. అదేవిధంగా వారి ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని ఈ వస్తువులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఈవో నాగరాజ, పంచాయతీ కార్యదర్శి రవిచంద్రబాబు, వార్డు మెంబర్లు చిన్న నాగరాజా,లక్ష్మయ్య, ఎంపీటీసీ, మండల కాప్టెడ్ మెంబెర్, వైసీపీ నాయకులు శ్రీపతి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం నారా లోకేష్ కు తగదని దళిత సంఘం నాయకుడు బండపల్లి సుభాష్ అన్నారు. ఈ సందర్భంగా రొంపిచెర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ నారా లోకేష్ అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవకుండా దళితులను విమర్శించడం సరికాదన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలను విస్మరించారని, ఇప్పుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి 98 శాతం ఎన్నికల హామీలను అమలు చేశారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు మంచి గుర్తింపు ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఓబులేష్, మల్లేపల్లి మీనాక్షి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సోమల: మాజీ శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం నాయకులు నారా లోకేష్ దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. శుక్రవారం సదుం మండలంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన అనంతరం దళితులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా దళితుల అభ్యున్నతికి, అభివద్ధికి ఎన్నో విధాల రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందజేస్తుందని, అయితే నారా లోకేష్ తన పాదయాత్రలో దళితులపై అనవసర వ్యాఖ్యలు చేసి తన స్థాయిని దిగజార్చుకోవడం ప్రజలు గమనిస్తున్నారని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతాపతి, మాధవ్, ప్రభాకర్, రాజేష్, ముని రామయ్య, రామానుజులు, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా

ప్రజాశక్తి-కుప్పం: స్థానిక బీసీఎన్ విద్యాసంస్థల ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రాంతంలోని రంజాన్ పండుగను పురస్కరించుకుని 110 కుటుంబాలకు రంజాన్ తోఫానీ బీసీఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు, బీసీఎన్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎన్.శాంత చేతుల మీదుగా కుప్పంలోని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అన్సర్, నబి, గనివుల్లా, అల్లాహ్ బక్ష తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: పార్లమెంటు టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ కార్యదర్శిగా గంగాధర నెల్లూరు మండలం వేపంజేరి గ్రామానికి చెందిన ఎం హరిప్రసాద్ శుక్రవారం నియామకమయ్యారు.

జడ్పిటిసిని కలిసిన జడ్పి ఛైర్మన్

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఆకస్మిక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, గుడిపాల మండలంలోని చీలాపల్లిలోని సీఎంసీ హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ తీసుకొంటున్న బైరెడ్డి పల్లి జడ్పీటీసీ ఆర్.కేశవులును జడ్పీ ఛైర్మన్ వాసు శుక్రవారం వెళ్లి పరామర్శించి, ప్రమాద కారణాలను తెలుసుకొని, ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి, వివిధ రకాల ఫ్రూట్స్ ఆర్థిక సహాయం అందజేసి, త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కీళ్లపట్ల పంచాయతీలో మదర్ థెరిసా విద్యాసంస్థల బీటెక్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంప్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అకడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా అకడమిక్ అధికారి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గత ఐదు రోజులుగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ శ్రీనివాసులు, వారి సిబ్బంది 150 మందికి పలు వైద్య సేవలు అందించినట్లు చెప్పారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పలమనేరు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రూరల్ మండలంలోని కూర్మాయి గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయం, కూర్మాయి, ముడివారి పల్లి బస్‌స్టాప్‌లలో శుక్రవారం సర్పంచ్ చెంగమ్మ జగన్ మోహన్ రెడ్డితో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పానీయాలు అధికంగా తీసుకోవడంతో ఎండ వేడిమికి తట్టుకునే శక్తి వస్తుందన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో చల్లని నీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ గిరిధర్, ఎంపీటీసీ నాగరత్న విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ, గ్రామ సచివాల సిబ్బంది, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలోని జాండ్లవారిపల్లి పంచాయతీలో సర్పంచ్ దేవులపల్లి నాగిరెడ్డి ఆధర్యంలో శుక్రవారం చలివేంద్రం ప్రారంభించారు. అనంతర సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గాలి జగదీష్

ప్రజాశక్తి-నగరి: నియోజవర్గ ముస్లిం సోదరులకు శుక్రవారం మాజీ మంత్రి ముద్దుక్రిష్ణమ నాయుడు తనయుడు గాలి జగదీష్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సంతోషంగా రంజాన్ పండుగ చేసుకోవాలని ఆయన సూచించారు.

నేరాలు-ఘోరాలు

యువకుడి మృతి

ఇళయరాజా (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని అగరమంగళం దళితవాడకు చెందిన కన్నయ్య కుమారుడు ఇళయరాజా (28) గంగాధర నెల్లూరు జైన్ ఫ్యాక్టరీ-2లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఆ యువకుడిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. మతుడు తల్లి రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

చోరీ కేసులో నలుగురి అరెస్ట్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండల పరిధిలోని రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్ల వైర్లు, సామాగ్రి చోరీలకు పాల్పడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ శుక్రవారం పాత్రికేయులకు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గత నెల రోజులుగా జక్కదొన, దేవరగుడిపల్లి, పచ్చికాపల్లం పంచాయతీలలో రైతుల పొలం దగ్గర మోటారు రాగి వైరు దొంగతనం చేసిన వారిని పట్టుకున్నట్లు చెప్పారు. తమ సిబ్బందితో కలిసి పచ్చకాపల్లం దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి రెండు వాహనాలు నిలిపి తనఖీ చేయగా అందులో 80 కేజీల రాగి వైరు ఉన్నట్లు తెలిపారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారు ఠాగూర్, కార్తీక్, అరవింద్, ముని కుమార్‌లుగా గుర్తించారు. వీరిపై విజయపురం ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదై ఉన్నట్లు తెలిపారు. ఈ చోరీ కేసుకు సంబంధించిన వారిని పట్టుకోవడంలో సహకరించిన పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించినట్లు చెప్పారు.

పూడుపాముల రవాణా కేసులో...

పలమనేరు: స్థానిక అటవీ శాఖ సబ్ డివిజన్ కార్యాలయ పరిధిలో శుక్రవారం పూడు పాముల అక్రమ రవాణా కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు అటవీశాఖ అధికారి నయీం ఆలీ శుతెలిపారు. అటవీశాఖ అధికారి కథనం మేరకు వివరాలిలా... గత మార్చి 2వ తేదీన పూడు పాముల అక్రమ రవాణా కేసులో నియోజకవర్గం వి.కోట మండలం మద్దిమాకులపల్లి చెందిన మురళి అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని కానీ అతను పరారీలో ఉన్నాడని తెలిపారు. గురువారం ఏప్రిల్ 20న మురళీని అరెస్ట్ చేసి విచారించగా ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్టకు చెందిన ఎన్ సుబ్రమణ్యం యాదవ్ ద్వారా పూడు పాములు వ్యాపారం చేసేవారమని తెలిపాడన్నారు. గతంలో 2018 లో ఎస్ఆర్ పురం మండలం పోలీస్ స్టేషన్లో సుబ్రమణ్యం యాదవ్ పై పూడు పాముల కేసు నమోదై పాత నేరస్తుడు అని తెలిపారు. కాగా మురళి, అదే గ్రామానికి చెందిన శబరి అనే అతను ద్విచక్ర వాహనంలో పూడు పాములను తరలిస్తుండగా ద్విచక్ర వాహనమును జప్తు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ఎస్ఓ సుకుమార్ , బీట్ ఆఫీసర్లు భారతి, కిషోర్, వాచర్లు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని గుండిగల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాధాకష్ణ భార్య జ్యోతి పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్‌లో 80వ రోజు అన్నదాన కార్యక్రమం మాజీ మంత్రి వర్యులు ఎం అమర్‌నాథ్‌రెడ్డి సారథ్యంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 78వ రోజు వెయ్యి కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారని అది కూడా ఒక శుభదినమని ఈరోజు అన్నదాన కార్యక్రమం చేపట్టడం గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు.

నాన్ బెయిలబుల్ కేసులు పెడతాం: ఎస్సై

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రౌడీ షీట్‌లలో కలిగిన వ్యక్తులు క్రిమినల్ కేసులలో దొరికితే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని రొంపిచెర్ల ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్‌లో ఆయన శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రౌడీ షీటర్లు దౌర్జన్యాలు, ఘర్షణలు, దోపిడీలకు దూరంగా ఉండాలన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. హద్దు మీరితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ముందస్తు రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఆకాష్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం రంజాన్ ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు ఆ పాఠశాల వైస్ ఛైర్మన్ సంగీత తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం విద్యార్థులు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ముస్లిం సోదరులందరూ పండుగను ఘనంగా జరుపుకోవాలని వైస్ ఛైర్మన్ ఆకాంక్షించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE ::PUTTUR
E.P. NO. 67 / 2022, O.S. NO. 128 / 2019
BETWEEN: K.C.Govindarajulu ......Decree holder
And: G.Varadarajulu Naidu ....Judgment debtor
UNDER ORDER 21 RULE 37 NOTICE TO THE JUDGMENT DEBTOR BY PUBLICATION
To
G.Varadarajulu Naidu, (Judgement debtor)
S/o G.Rama Naidu, Residing at Padmapuram, S.R. Puram Mandal, Chittoor Dist, A.P
Sir,
Please take notice the decree holder have filed the above E.P. for recovery of decree amount. The above E.P. is posted to 12-05-2023 for your notice. The Judgment debtor is directed to appear on 12-05-2023 at 10.30 A.M. before this Hon,ble court in person or through his Advocate. If the Judgment debtor fails to appear on that day the matter will be decided as exparte against the Judgement debtor in the E.P.
This is the order of this Hon,ble court.
Sri C. Anandaiah, B.A.B.L.,
Advocate for Decree Holder
Cell No.9441574791

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE ::PUTTUR
E.P. NO. 66 / 2022, O.S.NO. 128 / 2019
BETWEEN: K.C.Govindarajulu ......Decree holder
And: G.Varadarajulu Naidu ....Judgment debtor
UNDER ORDER 21 RULE 64 OF C.P.C. NOTICE TO THE JUDGMENT DEBTOR BY PUBLICATION
To
G.Varadarajulu Naidu, (Judgement debtor)
S/o G.Rama Naidu, Residing at Padmapuram, S.R. Puram Mandal, Chittoor Dist, A.P
Sir,
Please take notice the decree holders have filed the above E.P. for recovery of decree amount. by way of sale of E.P. Schedule Mentioned Property. The above E.P. is posted to 12-05-2023 for your notice. The Judgment debtor is directed to appear on 12-05-2023 at 10.30 A.M. before this Hon,ble court in person or through his Advocate.If the Judgment debtor fails to appear on that day the matter will be decided as exparte against the Judgement debtor in the E.P.
This is the order of this Hon,ble court.
Sri C. Anandaiah, B.A.B.L.,
Advocate for Decree Holder
Cell No.9441574791